అబద్ధపు హామీలపై నిలదీద్దాం


రాయదుర్గం: కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటా వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


మడేనహాళ్లిలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డి హీరేహాళ్(రాయదుర్గం): అధికారం కోసం అలవిగాని హామీలు ఇవ్వడం.. అధికారంలోకొచ్చాక వాటిని విస్మరించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అలవాటేనని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి బోజరాజ్‌నాయక్ అన్నారు. శుక్రవారం డి హీరేహాళ్ మండలంలోని మడేనహాళ్లి, లక్ష్మీపురం, లింగమనహళ్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సూపర్‌సిక్స్‌తో పాటు అదనంగా 143 వాగ్దానాలు ఇచ్చిన చంద్రబాబు.. ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అని చెప్పి, అమలు చేయలేదన్నారు. తల్లి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలులోనూ కొర్రీలు పెట్టారన్నారు. స్త్రీశక్తి పథకం వర్తించలేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చెప్పి, మాట తప్పారన్నారు. కూటమి అధికారంలోకొచ్చిన తర్వాత అన్నదాతకు అడుగడుగునా దగా చేశారన్నారు. కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షుడు తొండె వెంకటేశులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సుదర్శనరెడ్డి, బూత్ అధ్యక్షులు అంజిరెడ్డి, పార్టీ నాయకులు హనుమంతరెడ్డి, ఆంజనేయులు, హనుమన్న, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు మురిమోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కల్యం చిత్రయ్య, సింగాడి మంజు, యూత్ అధ్యక్షులు హనుమంతరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు విజయగౌడ, ధర్మేంద్రగౌడ, మండి జచరాంరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అసమర్థ పాలన

రాయదుర్గంటౌన్: రాష్ట్రంలో కూటమి అసమర్థ పాలన సాగిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని 14వ వార్డులో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, వార్డు ఇన్‌చార్జ్ అజయ్ యాదవ్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి చంద్రబాబు అబద్ధపు హామీలు, పథకాల అమలులో జరుగుతున్న మోసాలు వివరిస్తూ ప్రజలకు పథకాలు అందుతున్నాయా? లేదా అని క్షేత్రస్థాయిలో విచారిస్తూ ఇంటింటా పర్యటించారు. చైర్‌పర్సన్ శిల్పతోపాటు కౌన్సిలర్లు, నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా అన్నీ చేసినట్లు సభలు పెట్టుకుని చెప్పుకోవడమే చంద్రబాబు మోసపూరిత పాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శారదాదేవి, గౌని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, పట్టణ ఉపాధ్యక్షుడు సునార్ ఇస్మాయిల్, ప్రచార కార్యదర్శి తిప్పేస్వామి, మాజీ కౌన్సిలర్ రఘురాం, నాయకులు అంపారెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు నిజాముద్దీన్, రామాంజనేయులు, తిమ్మ రాజు, బాలిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జాకీర్, అల్తాఫ్, బడిగే బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

ఉరవకొండ: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు శుక్రవారం ధర్నా చేశారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను ఉద్దేశించి ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకొచ్చి 16 నెలలు అయినా ఉద్యోగ, ఉపాధ్యాయులక ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు బండారు నారాయణస్వామి పాల్గొన్నారు.


ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలు, ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన వారం రెండో రోజు శుక్రవారం నిరసన తెలియజేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ శ్యామ్‌కు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో వినతి పత్రాలు అందించారు. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, పట్టణశాఖ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు అనిల్, సురేష్, ఖాసీం, రవిచంద్ర, చన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మయ్య, మాజీ రాష్ట్ర కౌన్సిలర్ బీసీ తిమ్మప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ ఓబులేసుకు అందించారు.

శెట్టూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మురళి, నాయకులు బాలజీ, రామకృష్ణ, ముదిరాజు, గంగిరెడ్డి, వన్నూరుస్వామి , విష్ణువర్ధన్, మోహన్, శంకర్, మహిళా ఏపీటీఎఫ్ నేతలు వరలక్ష్మి, షాహిదా, లోకేశ్వరి పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మండల కార్యవర్గం ఏకగ్రీవం

కళ్యాణదుర్గం రూరల్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కళ్యాణదుర్గం మండల శాఖను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శుక్రవారం పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో ఎంపిక జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షుడు జి వెంకటేశులు, పరిశీలకులుగా పాతిరెడ్డి, సహాయ ఎన్నికలు అధికారులుగా వెంకటేశులు, నరేష్, కృష్ణ పాల్గొన్నారు. మండల అధ్యక్షుడిగా రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శిగా తుమాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆక్రమణ స్థలం పరిశీలన


రాయదుర్గంలోని 112 సర్వే నంబర్‌లో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం: పట్టణంలోని రాయదుర్గం రోడ్డులోని 112 సర్వే నం.లోని ఎల్ఎఫ్ రోడ్డు స్థలాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఇటీవల రాయదుర్గం రోడ్డుకు ఆనుకుని ఉన్న ఎల్ఎఫ్ రోడ్డును కొందరు ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ భాస్కర్, ఆర్ఐ ప్రసన్న, సర్వేయర్ ప్రభాకర్, వీఆర్వో గంగాధర్ ఆ స్థలాన్ని పరిశీలించారు. సదరు సర్వే నంబర్‌లో ఎల్ఎఫ్ రోడ్డు స్థలం 2.34 ఎకరాలు ఉందన్నారు. సదరు స్థలంలో కొందరు నిర్మాణాలను చేపట్టిన విషయాన్ని అధికారులు గుర్తించారు. నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

సీతారాం ఏచూరి వర్ధంతి


ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ: స్థానిక సీపీఎం కార్యాలయంలో కమ్యూనిస్టు దిగ్గజం సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద సీపీఎం నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం సీపీఎం నాయకులు మధు, రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నేత కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఏచూరి సొంతం అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, పెద్దముష్టూరు వెంకటేష్ పాల్గొన్నారు.

యూరియా పంపిణీ పరిశీలన

బ్రహ్మసముద్రం : మండలంలోని భైరవాని తిప్ప సచివాలయం పరిధిలో పోలేపల్లి లోని రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీని తహసీల్దార్ సుమతి శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో 280 బస్తాల యూరియాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ గోపాల్, ఆర్ఐ నాగిరెడ్డి , అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రాయదుర్గం: మండలంలోని 74 ఉడేగోళం వద్దనున్న 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ బాలు తెలిపారు. ఆవులదట్ల, పల్లేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి


లేపాక్షి మృతదేహం వద్ద సీపీఎం, కౌలు రైతు సంఘం నాయకులు

విడపనకల్లు: మండలంలోని హావళిగిలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న లేపాక్షి కుటుంబానికి ప్రభుత్వం రు.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల రంగారెడ్డి, కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశులు డిమాండు చేశారు. శుక్రవారం ఉరవకొండ ప్రభుత్వాస్పత్రిలో రైతు కుటుంబాన్ని పరామర్శించి, ఆకుటుంబానికి సానుభూతి తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

బొమ్మనహాళ్: అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు వస్తుందని ఎంఈఓలు మల్లికార్జున అన్నారు. మండలంలోని ఉంతకల్లు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వివేకానంద, దేవ శిఖామణి, నవీన్, నాయుడు, రామునాయుడు, అశోక్‌కు వీడ్కోలు సభ శుక్రవారం నిర్వహించారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఎంఈఓ, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్కన్న, స్కూల్ కమిటి చైర్మన్ కావేవి, నూతన ఉపాధ్యాయులు చంద్రనాయక్, శ్రీనాథ్ రావు, శ్రీనివాసురావు, భారతి పాల్గొన్నారు.

సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు

గుమ్మఘట్ట: సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని సర్పంచ్ రాజేష్ అన్నారు. గోనబావి ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్‌ను ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న సందర్భంగా శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

బెళుగుప్ప:మండల పరిధిలోని నరసాపురం గ్రామం గొల్లలదొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని శ్రీపాల్యం రాధాను సన్మానించారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం వరలక్ష్మి, శ్యామ్ సుందర్, యు.శ్రీనివాసులు, రామస్వామి, సురేష్ పాల్గొన్నారు.

నీటి సరఫరా పైప్‌లైన్ పనులకు భూమి పూజ


పైప్‌లైన్ పనులకు భూమి చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గంటౌన్: ఫిల్టరేషన్ పాయింట్ నుంచి బళ్లారి రోడ్డులోని జీఎల్ఎస్ఆర్ నీటి ట్యాంకులకు తాగునీటి సరఫరా పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం భూమిపూజ చేశారు. 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన రూ.30 లక్షల నిధులతో జరిగే ఈ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో కలిసి భూమి పూజ చేశారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఏఈ నరసింహులు, వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్లు శారదాదేవి, పొరాళ్ల గోవిందరాజులు, ప్రశాంతి, పద్మజ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని ప్రిన్సిపాల్ హర్షలత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మహత్య నివారణలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానసిక వైద్య నిపుణులు బాలాజీ హాజరై మాట్లాడారు. మొబైల్ వాడకం వల్ల మానసిక రుగ్మతలు అధికంగా వస్తాయన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ పీఆర్ఓ జీవన్‌కుమార్, కోఆర్డినేటర్ మౌనిక సాయి, ఐసీఐసీ కోఆర్డినేటర్ ప్రభావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భీమేష్

ఉరవకొండ: ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భీమేష్ నియమితులయ్యారు. విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వర్క్‌షాపులో శుక్రవారం రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఇందులో భీమేష్‌ను ఏఐఎస్ఏ సహాయ కార్యదర్శిగా ఎంపిక చేశారు.

దళిత రణభేరిని జయప్రదం చేయండి

రాయదుర్గంటౌన్: బీఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 24న జరిగే దళిత రణభేరిని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి రణభేరీ పోస్టర్లను విడుదల చేశారు. బీఎస్పీ రాయదుర్గం ఇన్‌చార్జ్ నాగరాజు, అధ్యక్షుడు జైచంద్ర, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు పదోన్నతి

గుమ్మఘట్ట: మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణకు పదోన్నతి లభించింది. డీఎల్‌డీఓగా పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయి. కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

టపాసుల విక్రయాలకు అనుమతి తీసుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: టపాసుల విక్రయాలకు అనుమతి తప్పనిసరి అని కళ్యాణదుర్గం డివిజన్ కార్యాలయం సిబ్బంది శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 20న జరగనున్న దీపావళి సందర్భంగా కళ్యాణదుర్గం డివిజన్‌లో టపాసుల విక్రయానికి తాత్కాలిక లైసెన్సు పొందేందుకు ఆసక్తి ఉన్న వారు ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆర్డీఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సీపీఐ నూతన కార్యవర్గం ఎంపిక

కుందుర్పి: మండల నూతన సీపీఐ నూతన కార్యవర్గాన్ని మాజీ ఎంపీపీ గిరిజమ్మ స్వగృహంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మొత్తం 21 మంది కౌన్సిల్ సభ్యులకుగాను 13 మంది ఉన్నారు. కార్యదర్శిగా బీకే శివలింగప్ప, సహాయ కార్యదర్శిగా శామ్యూల్‌ను ఎన్నుకున్నారు. సీనియర్ నాయకులు హరిదాసు, రఘువీరా తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కుందుర్పి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంఈఓలు తిప్పేస్వామి, శంకరన్న శుక్రవారం ప్రారంభించారు. గ్రామస్తుల విరాళాలతో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వరలక్ష్మి, సర్పంచు మారుతేశ్వరి, ఉపాధ్యాయులు, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుఖవ్యాధులు, హెచ్ఐవీ, టీబీపై అవగాహన

రాయదుర్గంటౌన్:హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖవ్యాధులు, క్షయవ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు యశ్వంత్ సూచించారు. శుక్రవారం సమగ్ర ఐఈసీ ప్రచారంలో భాగంగా బీటీపీ హౌసింగ్ లేఅవుట్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తొలి దశలోనే జాగ్రత్తలు పాటించాలి

కూడేరు: కేన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తించి వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలని సీహెచ్ఓ చంద్రకళ తెలిపారు. శుక్రవారం కుష్టు రోగుల కాలనీలో వైద్యాధికారులు కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ శిబిరం నిర్వహించారు. కేన్సర్ లక్షణాలపై వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కేన్సర్‌కు సంబంధించిన బుక్‌లెట్స్ అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వసుంధర, ఆశా వర్కర్లు పెద్దక్క, రామాంజనమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

గుమ్మఘట్ట: మండలంలోని గోనబావిలో వన్నూరుసాబ్‌కు గ్రామ వడ్డెర్ల యువ సంఘం తరఫున శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. ఇటీవల వన్నూరుసాబ్ ద్విచక్రవాహనంపై రాయదుర్గం వెళ్తుండగా, రోడ్డుప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడ్డాడు. కర్నూలు ఆస్పత్రిలో మెరుగైన చికిత్స చేయించుకునేందుకు వడ్డెర్ల యువ సంఘ సభ్యులు రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ఉరవకొండ: స్థానిక పుట్టపర్తి సత్యసాయి బాబా అవతార ప్రకటన దివ్యక్షేత్రం సమీపంలోని ఓ ఇంటిపై విద్యుత్‌స్తంభం కూలి పడింది. దీంతో ఇంట్లోని ఉన్న వారు బయటకు పరుగులుతీశారు. ఆసమయంలో విద్యుత్ సరఫరా ఉండడంతో ఏం జరుగుతుందోనని కాలనీవాసులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. గత కొన్నేళ్లు కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చాలని కాలనీవాసులు అధికారులకు కోరినా వారు నిర్లక్ష్యం చేశారు.

జ్వరం వస్తే రక్త పరీక్షలు చేయించుకోవాలి

కూడేరు: జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్త పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని వైద్యాధికారిణి ఉషారాణి ప్రజలకు సూచించారు. శుక్రవారం కూడేరులో వైద్యాధికారులు ఫీవర్ సర్వే చేపట్టారు. ప్రజల నుంచి రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ కరిష్మా, ఏఎన్ఎం వెంటలక్ష్మీ, ఆవావర్కర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

15న ఢిల్లీ సమావేశానికి మోనాలిసాకు ఆహ్వానం

వజ్రకరూరు: ఈనెల 15న ఢిల్లీలో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగనున్న సమావేశానికి సర్పంచు మోనాలిసాకు ఆహ్వానం అందింది. శుక్రవారం స్థానిక సచివాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. స్వచ్ఛ,సుజల్, నారీబల్ మిత్ర, సుశాసిత్ సమృద్ధి, సురక్ష, స్వస్తి, సంపన్న పంచాయతీల ప్రాతిపదికన సర్పంచులను ఎంపిక చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా మొత్తం 75 మందిని ఎంపిక చేయగా, అందులో తనకు అవకాశం వచ్చిందన్నారు.

అప్రమత్తంగా ఉండాలి


డెమో చేసి చూపిస్తున్న అగ్నిమాపక అధికారి రమేష్ కుమార్ రెడ్డి

కూడేరు: అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని అగ్ని మాపకశాఖ అధికారి రమేష్ కుమార్ రెడ్డి సూచించారు. బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీ నగర్‌లో సీఏటీసీ–11వ ఎన్‌సీసీ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. శుక్రవారం అనంతపురం అగ్నిమాపక శాఖ అధికారులు క్యాడెట్లకు గృహాల్లో, ఇతర ప్రాంతాల్లో గ్యాస్ లీకై మంటలు చెలరేగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. క్యాంప్ కమాండర్ చైతన్య రెడ్డి కర్నూల్, నంద్యాల, అనంతపురం జిల్లాలకు చెందిన 400 మంది క్యాడెట్లు, ఎన్‌సీసీ అధికారులు సుధీర్, అనీల్, గోవింద్, దేవమ్మ, పవన్ కుమార్, ప్రసాద్, అప్పారావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


పౌష్టికాహారం అందించలేదని ఫిర్యాదు

కళ్యాణదుర్గం రూరల్: దొడగట్ట ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించలేదని చెలిమప్ప అనే వ్యక్తి ఆర్డీఓ వసంత్‌బాబుకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. చెలిమప్ప మాట్లాడుతూ తన కూతురు జాస్వికరెడ్డికి దొడగట్ట ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ సెంటరులో పౌష్టికాహారం, గుడ్లు ఇవ్వలేదని సీడీపీఓకు గురువారం ఫిర్యాదు చేశాడు. తమపైనే ఫిర్యాదు చేస్తావా? అని చెలిమప్పపై అంగన్‌వాడీ కార్యకర్త పద్మ, ఆమె భర్త నరసింహులు దాడి చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

అందుబాటులో ఉంటూ సేవలందించాలి

బ్రహ్మసముద్రం : గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని డాక్టర్ సుమిత్ సోనీ, డాక్టర్ అమిత్‌త్యాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని పిల్లలపల్లిలోని ఆరోగ్య కేంద్రంలో వర్చువల్ ఎన్‌క్వాస్ అసెస్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి రాజేష్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం క్వాలిటీ కన్సల్టెంట్ స్టీఫెన్ పాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎంఎల్ హెచ్ మోనిక, జాన్సన్, ఏఎన్ఎం ఉమా, ఆశ కార్యకర్తలు ఆదిలక్ష్మీ, అనసూయ , మల్లక్క, తిమ్మక్క పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త మృతి


సలామ్ (ఫైల్)

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 31వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త చమ్మా సలామ్ (78) అనారోగ్యంతో గురువారం అర్ధ రాత్రి మృతి చెందారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, మాజీ కౌన్సిలర్ చుంచుల నాగప్ప, యూత్ పట్టణాధ్యక్షుడు అరవింద్‌బాబు, గోరంట్ల సత్యనారాయణ తదితరులు శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు బ్రహ్మసముద్రం విద్యార్థిని


విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం : జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెపక్‌తక్రా పోటీల్లో బ్రహ్మసముద్రం విద్యార్థిని శకుంతల ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. త్వరలో ఉరవకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని హెచ్ఎం చంద్రమౌళి, పీఈటీ ఇబ్రహీం శుక్రవారం తెలిపారు.

అధిక మోతాదులో మందులిస్తే చర్యలు

కుందుర్పి: రోగులకు అధిక మోతాదులో మందులు ఇస్తే చర్యలు తప్పవని పీహెచ్‌సీ వైద్యులు తరుణ్ సాయి ఆర్ఎంపీలను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో ఆర్ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధిక మోతాదులో మందులు ఇచ్చినా, యాంటీ బయోటిక్ మందులు మోతాదుకు మించి ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ ధర్మ సింగ్, సూపర్‌వైజర్లు ప్రకాష్, హేమలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'

డి హీరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని జాజరకల్లు, హిర్దేహాళ్ గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ రవీంద్రనాథ్‌రెడి తెలిపారు. కార్యక్రమానికి మండల జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీప్రసన్న

బ్రహ్మసముద్రం : ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత అని సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శుక్రవారం బ్రహ్మసముద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం రైడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ హెచ్ఐవీ, ఎయిడ్స్, టీబీ, డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ -2 క్రిష్ణానాయక్, ప్రిన్సిపాల్ శీలాసౌజన్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఖాసీంబీ, రామాంజనమ్మ, హెచ్ ఎస్ రామలక్ష్మీ, ఏఎన్ఎం వరలక్ష్మీ, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికి చేరుకున్న సురేష్


కుటుంబ సభ్యులతో సురేష్

బొమ్మనహాళ్: అనంతపురంలో బుధవారం జరిగిన సూపర్‌హిట్ సభకు వెళ్లి అదృశ్యమైన కురువల్లికి చెందిన సురేష్ శుక్రవారం తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సూపర్‌హిట్ సభలో తాను ఎక్కాల్సిన బస్సు మిస్ అయినట్లు సురేష్ తెలిపాడు. గ్రామానికి వచ్చేందుకు డబ్బులు లేక ఇబ్బంది పడుతూ ఉండగా, పత్రికల్లో వచ్చిన వార్తను చూపి స్థానికులు బళ్లారికి వెళ్లే ప్రైవేట్ బస్సులో ఎక్కించగా ఇంటికి చేరుకున్నట్లు సురేష్ తెలిపారు.

లేత్ ఇంజినీరింగ్ వర్క్‌షాపులో చోరీ

ఉరవకొండ: స్థానిక గవిమఠం రహదారిలోని కేజీఎన్ లేత్ ఇంజినీరింగ్ వర్క్‌షాపులో దొంగలు చొరబడి రూ1.50 లక్షలు విలువ చేసే బేరింగ్‌లు, మోటార్లు ఎత్తుకెళ్లారు. షాపు నిర్వాహకుడు జిలాన్ బాషా తెలిపిన మేరకు..షాపు షట్టర్లు ధ్వంసం చేసి బీరువాలోని బేరింగ్‌లు, మోటార్లు ఎత్తుకెళ్లారన్నారు.

ఆర్డీటీని పరిరక్షించాలని 15న భారీ ర్యాలీ


మహార్యాలీ కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష నాయకులు

ఉరవకొండ: ఆర్డీటీని పరిరక్షించాలని ఈనెల 15న అనంతపురంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్సీ,ఎస్టీ అఖిల పక్షనేతలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం నాయకులు మీనుగ గోపాల్, అకులప్ప మాట్లాడుతూ ఆర్డీటీ ద్వారా లబ్ధిపొందిన ప్రజలు, విద్యార్థులు, సీడీసీలు, మహిళా సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష నేతలు ఎల్లన్న, చాబాల సర్పంచ్ జగదీష్, మారెన్న, చంద్రశేఖర్, ప్రసాద్, వన్నూర్ స్వామి, తిప్పేస్వామి, అంజి, రాజశేఖర్, రమేష్‌బాబు, పెద్దన్న, కొత్తకోట మారెన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

765 కేవీ లైన్ ఏర్పాటుకు భూమి ఇవ్వండి


ఇప్పేరులో మాట్లాడుతున్న తహసీల్దార్ మహబూబ్ బాషా

కూడేరు: ఆర్‌జీజడ్‌స్కీం ద్వారా కర్ణాటక ప్రాంతం బళ్లారి నుంచి వైఎస్సార్ జిల్లా వరకు 765 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటుకు భూమి ఇవ్వాలని రైతులను అధికారులు కోరారు. శుక్రవారం ఉదిరిపికొండ, ఇప్పేరు, కమ్మూరు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, ఆర్‌జీజెడ్ విద్యుత్ లైన్ ఏర్పాటు ప్రతినిధులు గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ మహబూబ్ బాషా మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ ఉదయ్ భాస్కర్, ఆర్ఐ విజయభాస్కర్ రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.